


ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం జనవరి 24 , 2024 8 పేజీలు

## ఉమ్మడిఆదిలాబాద్‌జిల్లా

### అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి..మంత్రి సీతక్క

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రగతిపై సమీక్ష సమావేశం

8 లో



## ప్రజల అభివృద్ధే లక్ష్యంగా అందరు సమన్వయంతో పని చేయాలి

-రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




2 లో

## 13 మంది సింగరేణి ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేత

**మందమర్రి 23, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్ :** మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 గనిలో వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్న 13 మంది సింగరేణి ఉద్యోగులకు గని మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ పదోన్నతి పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాసిపేట 2 అండర్ గ్రౌండ్ లో పని చేస్తున్న 7గురికి హాలెజ్ ఆపరేటర్లుగా, 4గురికి అండర్ గ్రౌండ్ ట్రామర్లుగా, ఒక్కరికి సర్ఫేస్ హాలేజ్ ఆపరేటర్ గా, ఒక్కరికి సపోర్ట్ మెన్ గా పదోన్నతి పత్రాలు అందజేశామని తెలిపారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతను పెంచే విధంగా నైపుణ్యంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గని ఫిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, గని రక్షణ అధికారి ఇ సంతోష్ రావు, గని ఫిట్ ఇంజనీర్ బోధిరెడ్డి రఘు, గని సంక్షేమ అధికారి భార్గవ్, గని సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ దళితులకు భూహక్కులుకల్పించాలి

**నార్నూర్ ,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు భూ హక్కులు కల్పించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సితక్కను కలిసి దళిత జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం జంగుబాయి సందర్శనకు వెళ్తున్న మంత్రిని నార్నూర్ మండల కేంద్రంలో కలిశారు. ఏజెన్సీ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఆమెకు వివరించారు. భూహక్కులు, సాగు చేస్తున్న భూములకు పహనికు కూడా ఇవ్వడం లేదని అన్నారు. అందువల్ల ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో దళిత రత్న నర్సింగ్ మోరే, దళిత జేఏసీ నాయకులు మహేందర్ దుర్గే, కాంతారావ్ దుర్గే, అన్నాభావు సాటే అసోసియేషన్ అధ్యక్షుడు కోర్రల మహేందర్ తదితరులు ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వం వైఖరిపై కాంగ్రెస్ క్యాండిల్ ర్యాలీ

**మంచిర్యాల టౌన్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:**

రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా సోమవారం నాడు అస్సాం రాష్ట్రంలోని బతద్రవ ఆలయంలోకి అనుమతి నిరాకరించడం, నాగోన్ చౌరస్తాలో భారత్ జోడో న్యాయయాత్రను అడ్డుకోవడం తో కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల సురేఖ పిలుపుమేరకు మంచిర్యాల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐబీ చౌరస్తా నుండి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు అరికెల హేమలత మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో న్యాయ యాత్రను అడ్డుకోవడం బిజెపికి తగదని,ఈ యాత్ర భారత దేశ ప్రజల ఆకాంక్ష మేరకు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్నట్టు అన్నారు.బిజెపి ఎన్ని ఆటంకాలు సృష్టించిన భారత్ జోడో యాత్ర కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అభివృద్ధే లక్ష్యంగా
# అందరు సమన్వయంతో పని చేయాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్లో గల కొమురంభీం కాంప్లెక్స్లో ఏర్పాటు చేసిన సమావేశానికి మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, రాహుల్రాజ్, హేమంత్ బొర్కడే, ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు బి.రాహుల్, కుష్బూ గుప్తా, దీపక్ తివారి, ఫైజన్ అహ్మద్, మంచిర్యాల జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, సిర్పూర్,ఖానాపూర్,నిర్మల్ నియోజకవర్గాల శాసనసభ్యులు గడ్డం వినోద్,కోవ లక్ష్మి,పాల్వాయి హరీష్ బాబు, వెడ్మ బొజ్జు,అనిల్ జాదవ్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా అందరు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ప్రజల స్థితిగతులకు అనుగుణంగా సర్వతోముఖాభివృద్ధి కొరకు కృషి చేయాలని అన్నారు. ప్రాంతాలను సమన్వయం చేసుకుంటూ ఆదర్శవంతమైన మార్పు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి చేయూత అందించాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన హేమన్ డ్రాఫ్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటూ రాజ్యాంగ కల్పించిన హక్కులు, అధికారులను పొందేలా ప్రజలను చైతన్య పరచాలని, ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం (గణతంత్ర దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా వార్షిక పరీక్షలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని, వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కరించేందుకు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి నివేదిక రూపొందించాలని, వేసవిలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి 3 నెలల పాటు త్రాగునీరు నిరంతరాయంగా అందించేలా చర్యలు చేపట్టాలని, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి పారుదల శాఖల అధికారులు సమిష్టిగా పని చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజనుల సంక్షేమం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని, జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. అంతరాయం లేకుండా జిల్లాలలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్య, వైద్యం, సంక్షేమం, రహదారుల అనుసంధానం లాంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసే ఆలోచనతో ఆదర్శవంతమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై దాదాపు 4 గంటల పాటు సమీక్ష నిర్వహించారు. జిల్లాలు, శాఖల వారిగా కొనసాగుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## "సత్యశోధక్" సినిమాని మహారాష్ట్రకి వెళ్లి తిలకిస్తున్న మాలీలు



**ఆదిలాబాద్ జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**

మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల జీవిత చరిత్ర పై చిత్రీకరించిన "సత్యశోధక్ " మరాఠీ సినిమా జనవరి 5వ తేదీన విడుదల కాగా మహారాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మాలికులస్తులు ఆసక్తిగా మహారాష్ట్రలోని వివిధ పట్టణాల్లో ప్రదర్శించబడుతున్న సినిమా థియేటర్లకు వెళ్లి తిలకిస్తున్నారు. సినిమా రిలీజ్ అయిన మొదటి రోజునే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 28 మంది మాలి సంఘ కార్యకర్తలు నాగపూర్ లోని ఓ థియేటర్లో తిలకించారు. ఆ తర్వాత నిన్న సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన దాదాపు 60 మంది కార్యకర్తలు చంద్రపూర్ జిల్లా రాజుర తాలూకాలోని గడ్చాందూర్ వెళ్లి తిలకించి వచ్చారు. ఈ సందర్భంగా సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ బహుజన కులాల కోసం 150 సంవత్సరాల క్రితం పూలే దంపతులు పడ్డపాట్లు,చేసిన సేవా కార్యక్రమాలు వర్ణనాతీతమని బహుజన కులాలన్నీ తప్పనిసరిగా ఈ సినిమాను తిలకించి పూలే దంపతుల అడుగుజాడల్లో నడిచి సామాజిక న్యాయం పొందాలని అన్నారు. ఈ సినిమా తిలకించిన వారిలో ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు మేంగాజీ గుర్నూలే, వాంకిడి మండల కమిటీ కార్యవర్గ సభ్యులు నవేదరి గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాకర్ శెండే, మహిళా కార్యకర్తలు,తదితరులు ఉన్నారు. వీరికి గడ్చాందూర్ కి చెందిన సామాజిక కార్యకర్త రవి షేండే ఆఫర్ ధరలో టికెట్లు ఇప్పించి సహకరించడం విశేషం. నాగపూర్ లో కూడా క్షత్రియ కోసలే మాలి సంఘటన్ వ్యవస్థాపకులు శ్రీకృష్ణాజి మహాదురే,28 మంది కార్యకర్తల టికెట్లను స్వయాన కొని ఇచ్చి సినిమా చూపించారు. ఇలా మహారాష్ట్ర తెలంగాణ మాలీలు పరస్పర సహకారంతో పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడం విశేషం అని సుకుమార్ పేట్కులే అన్నారు.

## పాఠశాలలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**భైంసా,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ కు జయంతే కానీ వర్ధంతి లేని గొప్ప మహనీయుడు అని కొనియాడారు. అంతేకాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీరాముని సేవా కార్యక్రమంలో పాల్గొన్న రామ భక్తునికి ఘనంగా సన్మానం

**భైంసా,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మంతెనవార్ ప్రవీణ్ కుమార్ ను కాలనీవాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అయోధ్య రాముని పూజిత అక్షింతల వితరణ కార్యక్రమంలో,కిసాన్ గల్లి మహదేవ్ మందిరంలో 21 రోజులుగా కొనసాగిన హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహణలో ఆయన చేసిన సేవలకు గాను సన్మానించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాలి రవి, కిసాన్ గల్లి సర్పంచ్ నల్లగొండ సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు

సన్మానిస్తున్న దృశ్యం →



సూర్య



# సిరికొండ మండలకేంద్రంలో సనాతన ధర్మ సేవా సమితి సమ్మేళన

● అధిక సంఖ్యలో భారీ ర్యాలీ

**సిరికొండ జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో సనాతన ధర్మ సేవా సమితి సమ్మేళన మంగళవారం సిరికొండ శివాలయం ఆలయం సమీపంలో సనాతన ధర్మం సేవా సమితి స్థాపన అనంతరం పురవీధుల గుండా భావ్య శోభాయాత్ర మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ చాలిస్ కీర్తన్ భజనలతో భక్తి భావంతో చేస్తూ అధిక సంఖ్యలో భక్తులు జనాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ





నారాయణ మహారాజ్,మాట్లాడుతూ అందరూ భక్తి భావంతో ముందుకు నడవాలి ప్రతి శనివారం మంగళవారం హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా ను సదియోగం చేసుకోవాలన్నారు. సంస్కృతి సంప్రదాయలతో అందరూ తమ పూజిస్తూ కొనసాగించాలని చిన్న పెద్దలు పెద్ద ఎత్తున హాజరైన భక్తి జనులతో ఇంత పెద్ద ఎత్తున హాజరైనందుకు చాలా సంతోషకరమైన అనిపిస్తుందని అన్నారు. అన్నదానం కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంతో పాటు ఇచ్చోడ, ఇంద్రవెల్లి,భక్తులు రావడం జరిగింది గ్రామస్తులు గ్రామ యువకులు చుట్టుపక్కల గ్రామానికి పట్టేళ్ల నాయక్ ,కార్ బారి యువకులు, మహిళలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సేనాపతి మౌళి మహారాజ్. దిగంబర్ మహారాజ్ అమృత మహారాజ్, తదితరుల గ్రామాల నుంచి వచ్చిన మహారాజు సిరికొండ గ్రామం పెద్దలు యువకులు, మహిళలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు, భక్తి భావంతో భారీ సంఖ్యలో హాజరయ్యారు

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



పూలమాల వేస్తున్న ఎంపీటీసీ

**బెజ్జూర్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం బెజ్జూర్ ఎంపీటీసీ పర్వీన్ సుల్తాన్ అధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి అలంకరించారు. అనంతరం దేశ స్వాతంత్ర పోరాటంలో వీరోచితంగా పోరాడి ఆజాద్ హింద్ సైన్యాన్ని ఏర్పాటు చేసి చంద్రబోస్ ఆంగ్లయుల పాలిట సింహ స్వప్నంగా మారాడని ఎంపీటీసీ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జి.సునీత, ఉపాధ్యాయులు ఆర్.శ్రీనాథ్ కే.శ్రీనివాస్, అబ్దుల్ యాకూబ్, సమ్మయ్య, ఎస్కే.జమీల్, కపిల్, ఆశాజ్యోతి,సంతోష్,పుణేష్,బిఆర్ఎస్ నాయకులు జావిద్ అలీ ఖాన్ ,జి.తిరుపతి, ఎం.అరుణ్, సూర్ల కల్యాన్, గుర్లె అంజన్న, విద్యార్థులు ఉన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**తలమడుగు,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

సుభాష్ చంద్రబోస్ ధైర్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని హెడ్మాస్టర్ జ్యోతి అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో భారతదేశానికి స్వతంత్రం రావడానికి తన జీవితాన్ని అంకితం చేసిన స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించుకుని పూలు వేసి నివాళులు అర్పించారు ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జ్యోతి, లలితా, నగేష్, చిన్నయ్య,రాజు,సంతోష్ విద్యార్థులు ఉన్నారు.



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణం నేతాజీనగర్ లో భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి,శౌర్య దివాస్ వేడుకలను ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సూర్యుడని, జయంతే కాని వర్ధంతి లేని అమరుడని,స్వాతంత్ర్య సాధనే జీవిత ధ్యేయంగా తపించిన భరతమాత ముద్దు బిడ్డని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్,వార్డు కౌన్సిలర్ గాలి రవి,సర్పంచ్ అల్లకొండ సాయినాథ్,బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్,ప్రజా ప్రతినిధులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి

**రామకృష్ణాపూర్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో గల ఆర్కే వన్ ఏరియాలో గల సుభాష్ నగర్‌లో మంగళవారం బస్తీ వాసుల ఆధ్వర్యంలో 127 వ సుభాస్ చెంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్రాజీ సత్యనారాయణ, నక్క వెంకట స్వామి,ఆలుక పున్నం, మామిడీ గోపి, మేకల పొలు, పెరుక క్రాంతి, అలుక మల్లయ్య, నీరేటి లింగయ్యలు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో మొదలైన ఆటల సందడి

**భైంసా,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి సంవత్సరం జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే భైంసా మండలం మీర్జాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. విద్యధర్ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల యొక్క శారీరకధారుధ్యం మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కదారి దశరథ్,మల్లికార్జున్, సత్యనారాయణ,శ్రీనివాస్,గజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీఐ పునరుద్ధరణతో పాటు ఆర్మూర్ రైల్వే లైన్, విమానాశ్రయం నిర్మించాలి

## ... రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

**అదిలాబాద్,జనవరి23,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లోగా సిసిఐని పున ప్రారంభించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. సిసిఐ పరిశ్రమ పునరుద్ధరణ అదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు ,విమానాశ్రయం నిర్మాణం కోసం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సీసీఐని గతంలో బిజెపి ప్రభుత్వం ఉండగానే మూతపడింది గత ఎన్నికల్లో సిసిఐ తెరిపిస్తామని హామీతో అదిలాబాద్ ప్రజలు ఎంపీగా గెలిపించిన ఇప్పటికీ కాకపోవడం ఆశ్చర్యకరమని సిసిఐ మళ్లీ ప్రారంభమైతే వేల సంఖ్యలో ఉద్యోగాలు పరిశ్రమలు ఏర్పడి అవకాశం ఉందని అంతేకాదు



అదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయిస్తామని మాట వరసకే సరిపోతుందని ఇప్పటికీ ఓ మెట్టు కూడా ఎక్కకపోవడం హాస్యస్పదమని అన్నారు. ఈ రైల్వే లైన్ ఏర్పడితే అదిలాబాద్ ప్రజలు ఇప్పుడు రైల్లో ప్రయాణిస్తే మహారాష్ట్ర మొత్తం తిరుగుతూ 12 గంటలు సమయం పడుతుంది హైదరాబాద్ కి వెళ్లాలంటే అదిలాబాద్ నుంచి ఆర్మూర్ కు రైల్వే లైన్ పడితే రవాణా సదుపాయం మెరుగుపడి ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మాణానికి అన్ని అనుకూలతలు ఉన్న గత రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో భాగంగా 1961 ఎకరాలు గుర్తించింది. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పలుమార్లు సర్వేలు చేసిన సర్వేలకే పరిమితమైతుంది తప్ప ఇప్పటికీ విమానాశ్రయం కాకపోవడం ఇక్కడున్న నాయకుల చేతకానితనం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పార్లమెంట్ ఎన్నికల గంట మోకముందే సిసిఐ పునః ప్రారంభించాలని అదిలాబాద్ నుంచి ఆర్మూర్ కు రైల్వే లైన్ కోసం నిధులు కేటాయించాలని విమానం ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయానికి కావలసిన ఏరుపాట్లు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఆర్మూర్ లైన్ సిసిఐ పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండి దత్తాత్రేయ సిపిఎం సీనియర్ నేత, ముఖ్య అతిథి రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, వక్తలు అశోక్ ప్రభాకర్ రెడ్డి సంజీవరెడ్డి నారాయణ నాంది రామయ్య లోకారి పోశెట్టి రూపేష్ రెడ్డి రమేష్ అంబకంటి అశోక్ లంక రాఘవులు రాహుల్ జగన్ సింగ్ మనోజ్ రాందాస్ సచిన్ ఆశన్న తదితరులున్నారు.

# శనగ పంట తెగుళ్ళ నివారణకు జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**బజార్హత్నూర్ ,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

శనగ పంట తెగుళ్ళ నివారణకు జాగ్రత్తలు పాటించాలని,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. మండలంలోని పలు గ్రామాలను మండల వ్యవసాయ విస్తీర్ణాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో యాసంగిలో సాగుచేస్తున్న,శనగ పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రైతులు శనగ పంటను అత్య ధికంగా పండిస్తున్నారన్నారు. శనగలో కొన్నిచోట్ల శనగ పచ్చ పురుగుతో పాటు,లద్దె పురుగు సోకిందని వీటి నివారణకు నోవాల్యురాన్, ఇమామెక్టిన్,బెంజోయేట్ మందులను పిచికారీ చేయాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణం లోని మార్పులవలన తెగుళ్లు సోకే అవకాశం ఉందని, అందుకు తెగుళ్ల నివారణకు మేటలక్సిల్ంమంకో జెబ్ మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈవోలు రామ్,రాజేశ్వర్,రైతులు ఉన్నారు.



# కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.దూలం శ్రీనివాస్ ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు



**శ్రీరాంపూర్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కులను కాపాడుకోవాలన్న, సింగరేణి సంస్థలు కాపాడాలన్న ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సిఐటియు పిలుపు నిచ్చింది. మంగళవారం ఎస్ఆర్పి ఓసిలో గట్టు మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన బెల్ట్ క్లినింగ్ కార్మికుల సమావేశంలో దూలంశ్రీనివాస్ ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు సమ్మె పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులపై దాడి చేస్తూ, కార్మికులను కార్పొరేట్ల కట్టు బానిసలుగా, నడిచే యంత్రాలుగా మార్చే కుట్రలకు పునాదులు వేస్తున్నాడు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో నాలుగు లెబర్ కోడ్ల పేరుతో కార్మికుల జీవితాలతో చెరగటం ఆడుతున్నారు. అంతే కాకుండా 12 గంటల పని విధానంతో కార్మికుని పూర్తిగా యంత్రంలా మార్చే పనిలో నిమగ్నమయ్యాడు. జాతీయ కనీస వేతనం రోజుకు 178/- రూపాయలు సరిపోతాయంటూ చెప్పడం, బిజెపి మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ తిండి ఖర్చే దాదాపు 100 కోట్లు దాటింది. అలాంటిది, ఒక కుటుంబం నెలకు దాదాపు నాలుగు వేల రూపాయలతో ఏలా బతుకుతారో బిజెపి మోడీ ప్రభుత్వం చెప్పాలి అని అన్నారు. అంతేకాకుండా అడ్డు అదుపు లేకుండా నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యులకు బతుకులను భారం చేస్తున్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టాలంటే సింగరేణి కాంటాక్ట్ కార్మికులంతా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని, కార్మికుల హక్కుల జోలికి వస్తే పోరాటాలతో బిజపి మోడీ ప్రభుత్వం మెడలు వంచుతామని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్, సంపత్, సమ్మయ్య, శీను, నరేష్, సన్నీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం సరికాదు

## -నిర్మల్‌లో కాంగ్రెస్ నాయకుల నిరసనలు

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

అస్సాంలో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ పాదయాత్రను బీజేపీ నాయకులు అడ్డుకోవడంపై నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిరసన చేపట్టారు. స్థానిక గాంధీ పార్క్ లోని బాపూజీ విగ్రహం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని, ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడిగా భావిస్తున్నట్టు అన్నారు. ఇలాంటి దాడులు చేయడం సరికాదని పేర్కొన్నారు. రాహుల్ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం, గుడి సందర్శనకు అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ధోరణి సరికాదన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు అండగా, పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో రాహుల్ తలపెట్టిన యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు.



# ప్రధాని నరేంద్రమోదీ,నాయకత్వాన్ని బలపర్చాలి.బీజేపీ

**ఆదిలాబాద్ జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**



ప్రధాని నరేంద్రమోదీ, నాయకత్వాన్ని బలపర్చాలని,రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోర్ కమిటీ సమావేశాన్ని స్థానిక ఎస్టీయూ భవన్ లో పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు,ప్రస్తుత ఎమ్మెల్యేలు,జడ్పిటిసిలు,నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆదిలాబాద్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తమ శక్తి యుక్తులను అన్నిటిని



ఉపయోగించి అసెంబ్లీ నియోజక వర్గాన్ని గెలుపించుకున్నారని అన్నారు.అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.ఆదిలాబాద్ ఎమ్మెల్యే బీజేపీ పార్లమెంట్ నియోజక వర్గ ఇంచార్జ్ పాయల్ శంకర్, మాట్లాడుతూ యావత్ భారత దేశం బీజేపీ వెంట ఉందని అన్నారు,ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరుస్తుందన్నారు ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఎవరి వచ్చిన పూర్తి స్థాయిలో నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు.త్వరలో మరిన్ని విషయాలను మనమందరం కూర్చొని చర్చిద్దామని అన్నారు.ఈ సమావేశంలో ఎంపి సోయం బాపూరావు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, మహేశ్వర రెడ్డి, రామారావు పటేల్,మాజీ ఎంపీ రాథోడ్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సదర్మాట్ నీటి సమస్యను సితక్కకు వివరించిన ఆయకట్టు రైతులు

**కడెం,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలానికి చెందిన లింగాపూర్, సారంగపూర్, మాసాయిపేట, కొత్త మద్దిపడగ, పాతమద్దిపడగ,లక్ష్మీసాగర్,పెద్దూర్,పెత్తర్పు గ్రామాల సధర్మాట్ ఆయకట్టు రైతులు ఈరోజు ఉట్నూర్



కొమరం భీం కాంప్లెక్ లో జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి. అనసూయ(సీతక్క)గని కలిసి సధర్మాట్ రైతులకు 2వ పంటకు నీరందేలా చూడాలని,సధర్మాట్ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విన్నవించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సధర్మాట్ రైతుల సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని తప్పకుండా సధర్మాట్ రైతులను ఆదుకుంటామని తెలిపారు..ఈ కార్యక్రమంలో కడం మండల కాంగ్రెస్ నాయకులు జడ.ఇందూరునేత,జడ,రాజేష్ నేత,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# అంగన్వాడీ పాఠశాలలో విద్యార్థులకి ఆటల పోటీలు

**కడెం,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఎం లక్ష్మీ అధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు రానున్న గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను అందజేయనున్నట్లు అంగన్వాడి టీచర్ లక్ష్మీ తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సర్కారు బడిలోనే చక్కటి విద్య

## - ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ల బహుకరణ

## - కరీంనగర్ రూరల్ ఏసిపి కర్ణాకర్ రావు



**ఖానాపూర్ ప్రతినిధి జనవరి 23 సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జెడ్ పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలకు, మస్కాపూర్ గ్రామంలోని జడ్ పి ఎస్ ఎస్ పాఠశాలకు సిమ్ సన్ ఫార్మా లిమిటెడ్, నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 24 కంప్యూటర్లను బహుకరించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కరీంనగర్ రూరల్ ఏసిపి తాండ్ర కర్ణాకర్ రావు మాట్లాడినారు. తన స్వగ్రామమైన ఖానాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలకు ఏదైనా మంచి పని చేయాలనే ఉద్దేశంతో తన మిత్రుడు సిమ్ సన్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంచాల సత్యనారాయణ దృష్టికి, నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేష్ దృష్టికి ఖానాపూర్ పాఠశాలలను తీసుకువెళ్లినానని, వారు మంచి మనసుతో స్పందించి మస్కాపూర్ పాఠశాలకు 14 కంప్యూటర్లు,



బాలికల పాఠశాలకు 10 కంప్యూటర్లు బహుకరించడం చాలా సంతోషదాయకమైన విషయమని అన్నారు. తాను, తన మిత్రులు చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఈ స్థాయికి వచ్చామని అన్నారు. సర్కారు బడిలోనే చక్కటి విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకొని డిజిటల్ విప్లవంలో భాగస్వాములు కావాలని అన్నారు. బాలికల పాఠశాలలో సర్వస్ విన్యాసాలు ప్రదర్శించిన బాలికకు ఏసిపి కరుణాకర్ రావ్ నగదు బహుమతి అందించారు. సిమ్ సన్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంచాల సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడాలని, ఎక్సర్సైజ్, యోగ, ధ్యానం చేయాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు పాఠశాలలకు అందిస్తామని, పాఠశాలలో ఫిజిక్స్ కెమిస్ట్రీ ల్యాబ్ ల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు తమ వంతు సేవా చేయడం ఆనందంగా ఉంది అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేయడానికి తాము కృషి చేస్తామని అన్నారు. ఖానాపూర్ పాఠశాలలకు కంప్యూటర్లు అందించడానికి కృషిచేసిన ఏసిపి కర్ణాకర్ రావుకు పుర ప్రముఖులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. అనంతరం దాతలను, ప్రముఖులను శాలువలతో సన్మానించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాండ్ర చంద్రశేఖర్ రావు, మస్కాపూర్ విద్యా కమిటీ చైర్మన్ పుప్పాల కృష్ణ, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం, మస్కాపూర్ సర్పంచ్ మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, గ్రామ ప్రముఖులు గజానంద్, లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ మధుసూదన్, మస్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల నరేందర్ రెడ్డి, బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సంధ్యారాణి పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఉద్యోగికి సంతాపం

**రామకృష్ణాపూర్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న నల్లూరి శంకర్ జనరల్ మజ్దూర్ అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడంతో మంగళవారం ఉదయం సివిల్ కార్యాలయంలో అధికారులు తోటి ఉద్యోగులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబానికి ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు డివై ఎస్ఈ శ్రీధర్, జె ఈ. దేవ్ కుమార్, సీనియర్ సూపర్వైజర్ ఆర్. శ్రీనివాస్, సూపర్వైజర్ సద్మాన్, వెంకటస్వామి, ఉద్యోగులు ఫిట్టర్స్, వాల్ ఆపరేటర్స్, పంపు ఆపరేటర్స్, జనరల్ మజ్దూర్స్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవ భవన్ క్యాంప్ కార్యాలయంలో టీఎస్ఈఈ ఉపాధ్యాయుని యూనియన్, కార్మిక సంఘమైన ఐఎన్టియూసి సంఘం, నూతన సంవత్సర క్యాలెండర్ ను కంది శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి సమస్యలున్న జిల్లా ఇన్చార్జి మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిశుమందిర్ లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**ముధోల్, జనవరి23,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్యులు శ్రీనివాస్.. సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర, పరాక్రమాన్ని వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ముధోల్, జనవరి23,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్, బ్రహ్మణ్ గావ్, బిద్రెల్లి సబ్ స్టేషన్ ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బాసర మండల విద్యుత్ శాఖ ఎడిఈ బి. లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజుల్లో మెరుగైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా 33 కేవీ ఎలెక్ట్రికల్ లైన్ల నిర్వహణ మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## శ్రీ నాగభూషణ విద్యాలయంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**బాసర, జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమర యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జారికోటే బాబురావు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ గొప్పతనం, జీవిత చరిత్ర వివరించారు. ఆజాద్ హింద్ ఆర్మీ స్థాపించి భారత దేశ సైన్యాన్ని నడిపించిన గొప్ప నాయకుడని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సులోచన ఉపాధ్యాయులు రవికుమార్, కిషన్, గోపాల్, నర్సింగ్ రావు, శరత్ గైక్వాడ్, రాజేందర్, మహేష్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టియు కృషి



**ముధోల్, జనవరి23,సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ పీఆర్టీయూ-2024 కాలెండర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు నిరంతర పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు నిరంతర పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు, సంజీవ్ రావు దేశాయ్, ఎంఈఓ మైసాజి, ఎంపీడీఓ నాగనాథ్, మెడికల్ ఆఫీసర్ ఆకాష్, సంఘం అధ్యక్షుడు కె. గంగాధర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, తేజశ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రమేష్, నోడల్ అధికారి నర్సారెడ్డి, రఘు, సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు సందడి

**-ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు**

**-వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులు**

**-విద్యతోపాటు విద్యా అనుబంధ కార్యకలాపాలనూ సద్వినియోగం చేసుకోండి**

**-ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్**

**బెల్లంపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు సందడి నెలకొంది. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ముందస్తు పోటీలు, ప్రదర్శనలకు సంబంధించిన కార్యక్రమాలు మంగళవారం జరిగాయని ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

### వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

ఇందులో భాగంగా కళాశాలలోని బీఏ బీకాం బీఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్లం మరియు తెలుగు మాధ్యమాలలో వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు ఆయా విభాగాల వారీగా బహుమతులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటర్ దినోత్సవానికి సంబంధించి నాటిక ప్రదర్శనకు కూడా విద్యార్థులు సమాయత్తమవుతున్నారు. ఇందుకు సంబంధించిన సందడి కళాశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

### సద్వినియోగం చేసుకోండి: ప్రిన్సిపాల్

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించే దిశగా అనేక ఇతర కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఓట్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు రకాల కార్యక్రమాలు చేపడుతుండగా విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా భాగస్వామ్యం అవుతుండడం ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. అత్యున్నతమైనటువంటి డిగ్రీ విద్యను అందిస్తున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విద్యార్థులు అందరూ హాజరుకావాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు వారి పిల్లలను కళాశాలకు పంపించి వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వానరానికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు

**ముధోల్,జనవరి23,సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రమైన ముధోల్ లో ని మ హాలక్ష్మి గల్లీలో ప్రమాదవ శాత్తు విద్యుత్ తీగలకు తగిలి మంగళవారం ఉదయం ఓ వానరం గాయపడి మృతిచెందింది. దీంతో విషయం తెలుసుకున్న హిందూవాహిని సభ్యులు సాంప్రదాయబద్ధంగా వానరానికి పూలదండలు వేసి పూజలు చేసి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటారు. ఈ కార్యక్రమంలో విజయ్ అనిల్, రాకేష్, నితిన్, అర్జున్, సాయి తదితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, సర్నాపూర్ జి, మామడ, లక్ష్మణ్ చందా, దిలవార్ పూర్, సారంగాపూర్, సొన్ మండలాలకు చెందిన సుమారు 259 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఆర్డీఓ., మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎంఆర్ఓ.లు, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ 127వ జయంతి వేడుకలు

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి లవకుమార్ గౌడ్, నాయకులు నేరెళ్ళ బాబు, కిషన్, విష్ణు, ప్రభాకర్, శంకర్, రాకేష్, అక్షయ్,కళ్యాణ్ పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా సాయి భోజన్
## - గర్భిణులకు బాలింతలకు రోగులకు అన్నదానం
## - ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం
## - బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి టౌన్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు.




ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

### నేతాజీ స్మరణలో

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను గుర్తు చేసుకుంటూ ఆయన పేరిట అన్నదానం చేయడం ఆనందంగా ఉందని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. దేశం కోసం పోరుబాట పట్టి బ్రిటిష్ వారిని గడగడలాడించిన నేతాజీ ఈ భారత దేశ భూ మండలం ఉన్నంతవరకు గుర్తుంటారని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతి సేవకులు ఈగురపు భాస్కర్, డి మధుకర్, వేల్పుల రాజేందర్, అంకతి తిరుపతి, మారుముఖం సురేష్ , డాక్టర్లు డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఖానాపూర్,జనవరి23, సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ పట్టణంలోని పద్మశాలి సంఘం తిమ్మాపూర్ (ఖానాపూర్) పంతా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. మంగళవారం కుల సంఘం పెద్దలు, సంఘ సభ్యులు అంతా కలిసి సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంకం రాజేందర్, ప్రధాన కార్యదర్శి చెట్పల్లి దత్తాద్రి, ఉపాధ్యక్షులుగా అంకం శంకర్, బొప్పారావు రాజేశ్వర్, బైరి శ్రీనివాస్, ఆడెపు శంకర్, సంయుక్త కార్యదర్శిగా రామ్ భీమ లింగు, నల్ల రమేష్, ముఖ్య సలహాదారులుగా అంకం శ్రీధర్, భోగా లక్ష్మణ్, అంకం లక్ష్మణ్, దాసరి నారాయణ, గూడెం శ్రీనివాస్, రామ్ భీమేశ్వర్, గౌరవ అధ్యక్షులు గా మోరే రాజమౌళి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

## కళా భారతి చేనేత హస్త కళా మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ కళా భారతి చేనేత హస్త కళామేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం చేతి వృత్తుల చేనేత వస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.వైద్యాధికారి డా. రమేష్

**మందమర్రి టౌన్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**
చెడు మార్గాలైన పొగాకు, గంజాయి తదితర మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, చిన్న పొరపాటు జీవిత దిశనే మార్చేస్తుందని మందమర్రి ప్రభుత్వ వైద్యాధికారి డా. రమేష్ అన్నారు. మంగళవారం మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కొనాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ప్రభుత్వ వైద్యాధికారి డా. రమేష్ పాల్గొని



విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో సరైనా పోషకాహారం తీసుకోవాలని, సమయానికి నిద్రపోవాలని, నడక, యోగ వలన మానసిక ప్రశాంతత వస్తుందని అన్నారు. డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరం అయ్యాయని, యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని, వ్యసనాలకు బానిసలుగా కారాదని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను గుర్తుపెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, సిహెచ్ఓ కే.గంగాధర్, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి మల్లిక, ఎంఎల్ హెచ్ పీ లు రాజశ్రీ, స్వర్ణలత, కాలేజీ సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

## కార్మెల్ పాఠశాలపై చర్యలు చేపట్టాలని ఎంఈఓ కి వినతి

**మందమర్రి టౌన్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**
నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మందమర్రి మండల కేంద్రంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలపై వెంటనే చర్యలు చేపట్టాలని మంగళవారం మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించిన విద్యార్థి సంఘం నాయకులు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ జీఓ ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడిపిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల విద్యార్థులకు బోధన నడుస్తున్న సమయంలోనే నూతన భవనాన్ని నిర్మిస్తున్నారని, భవనం నిర్మిస్తున్న సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగడం తోపాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వెంటనే పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాల కోల్ బెల్ట్ రహదారిని అనుకొని



ఉండటంతో విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, గతంలో విద్యార్థులు ప్రమాదాలు గురైన సంఘటనలు సైతం కలవని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనంలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, జూనియర్ కళాశాల, హాస్టల్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ టై, బెల్ట్, టీ షర్ట్ లు, పుస్తకాలు అమ్ముతూ, విద్యను వ్యాపారం చేస్తూ, ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. వెంటనే పాఠశాలపై విచారణ చేపట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిడి గోపాల్, బిసివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే సల్మాన్ లు పాల్గొన్నారు.

## ఆడిట్ కారణంగా పదవి విరమణ కార్మికులకు
## బకాయిలు ఆలస్యం...శైలేంద్ర సత్యనారాయణ

**మందమర్రి జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పదవి విరమణ పొందిన కార్మికులకు జనవరి 19 న చెల్లించాల్సిన బకాయిలు ఆడిట్ కారణంగా మూడు రోజులు ఆలస్యంగా చెల్లించడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి, కార్పొరేట్ చర్చల 11మెన్ కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసి సంబంధిత అధికారులపై ఒత్తిడి చేయడం వల్ల ఆడిట్ త్వరితగతిన పూర్తి చేసి మంగళవారం రిటైర్డ్ కార్మికులందరికీ బకాయిలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని సంఘాలు ఇదే అదునుగా యూనియన్ పై తప్పుడు ప్రచారాలు




చేస్తున్నాయని, అటువంటి చేతగాని కార్మిక సంఘాల మాయమాటలు నమ్మవద్దని, వారి అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పదవి విరమణ కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దని ఏఐటీయూసి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడుతుందని తెలిపారు.

సూర్య

బుధవారం, 24 జనవరి 2024

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి.మంత్రి సీతక్క

## - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రగతిపై సమీక్ష సమావేశం



**ఆదిలాబాద్ జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు,కలసి సమిష్టిగా కృషి చేయాలని,రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క కోరారు.మంగళవారం ఉట్నూర్ కొమురంభీం కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా ప్రగతిపై ఆదిలాబాద్,మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, బదావత్ సంతోష్, హేమంత్ బొర్కడే, ఆశిష్ సంగ్వాన్,అదనపు కలెక్టర్, ఇంచార్జి ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్త, అదనపు కలెక్టర్లు బి.రాహుల్, దీపక్ తివారి, ఫైజన్ అహ్మద్, ఉమ్మడి జిల్లా అటవీ అధికారులు ప్రశాంత్ బాజీరావు పాటిల్,శివ్ ఆశిష్ సింగ్, నీరజ్ టిబ్రెవాల్, కే.రాంకిష్, ఆదిలాబాద్,బోథ్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్,సిర్పూర్, ఖానాపూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు పాయల్ శంకర్,అనిల్ జాదవ్,గడ్డం వినోద్,కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు,వెడ్మ బొజ్జు లతో కలిసి ఆమె శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అందరు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఉమ్మడి జిల్లాలోని మారుమూల గ్రామాలు,తండాలు, విద్యా,వైద్యం,రోడ్లు,రవాణా, నీటిసరఫరా,విద్యుత్ వంటి ఇతరత్రా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందే దిశగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధికి ప్రాధాన్యత అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గిరిజనుల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన కొమురం భీం, హేమన్ డ్రాఫ్,డా. బి.ఆర్.అంబెడ్కర్ ఆశయా సాధనకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలు పొందేలా చైతన్య పరచాలని, ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం (గణతంత్ర దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అన్నారు. రానున్న వేసవి దృష్ట్యా మారుమూల గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, భగీరథ నీటిని ప్రతి గ్రామంలో ప్రతి రోజు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజనుల సంక్షేమం,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని, జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టుల వివరాలు, ఆయకట్టు సాగు, విస్తీర్ణం జిల్లాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్ శాఖల అధికారులు ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలు, శాఖల వారిగా కొనసాగుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు.



ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు,విద్యుత్,రవాణా వంటి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.

ఆదిలాబాదు ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఎయిర్ పోర్ట్, ఆదిలాబాదు నుండి ఆర్మూర్ కు వయా నిర్మల్ మీదుగా రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాట్లాడుతూ బోథ్ నియోజక వర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు,అభివృద్ధికి, కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందిద్దాం

## - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**ఆసిఫాబాద్ ప్రతినిది 23 జనవరి సూర్య మేజర్ న్యూస్**

పవిత్రమైన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు అందరూ సమిష్టిగా కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జిల్లాలోని కెరమెరి మండలం మహారాజ్ గూడ గ్రామంలోని జంగుబాయి దేవస్థానంలో ఈనెల 14 నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహా పూజ కార్యక్రమంలో మంగళవారం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి జంగు బాయిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగు బాయి దర్శనానికి వచ్చిన రాష్ట్రమంత్రికి ఆదివాసీలు సాంప్రదాయ పద్ధతులలో డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ జంగు బాయి దేవత ప్రదేశము చాలా పవిత్రమైనదని, ఆదివాసుల ఆరాధ్య దైవమని, ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, వీటిని కాపాడి భవిష్యత్తు తరాలకు అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. జంగుబాయి దేవత సన్నిధిలో త్రాగునీటి సౌకర్యము, ఆలయానికి చేరుకునేందుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రహదారి నిర్మాణము చేపడుతామని, జంగు బాయిని దర్శించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నందున పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఉమ్రి నుండి దేవస్థానం వరకు రహదారి నిర్మాణం చేపడతామని అన్నారు. జంగు భాయి దేవత అడవిలో వెలిసిందని, ఈ అడవిని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, అడవిలోని వన్యప్రాణులకు ఎలాంటి హాని కలిగించకూడదని, సహజ వనరులు కాలిన ఈ ప్రాంతాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఇదే క్రమంలో కేస్లాపూర్ లోని నాగోబా దేవాలయం, సమ్మక్క సారలమ్మ జాతరలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఆదివాసుల ఆచారాలను కాపాడేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఆదివాసులు విద్యారంగంపై దృష్టి సారించి అన్ని రంగాలలో ఎదగాలని, ఆదివాసి ఆచారాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలని, జంగు బాయి ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తదనగుణంగా అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవమైన జంగుబాయి చీకటి గుహలో దూప దీపాలతో వెలుగొందుతున్న దేవత అని, ఈ ప్రాంత విశిష్టత తెలుసుకొని దర్శించుకోవాలని ఉద్దేశంతో ఈరోజు రావడం జరిగిందని, జంగు బాయి దేవతను దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాలప్రకారంఈ ప్రాంతఅభివృద్ధికికృషిచేస్తామని తెలిపారు.అటవీ,విద్యుత్, ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.



